నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక
ఆదివారం, ఆగస్టు 09, 2026


# వరంగల్ వేదికగా థానాకాన్--2026 రాష్ట్ర మహాసభ

**- ఆగస్టు 9న వజ్ర గార్డెన్స్‌లో 11వ వార్షిక రాష్ట్ర మహాసభ**




**వరంగల్, ఆగస్టు 7 (సుదీక్ష న్యూస్):** తెలంగాణ ఆసుపత్రులు మరియు నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 11వ వార్షిక రాష్ట్ర మహాసభ 'థానాకాన్--2026' ఈ నెల 9న ఆదివారం వరంగల్‌లోని అరేపల్లి వజ్ర గార్డెన్స్‌లో ఘనంగా నిర్వహించనున్నారు. ఈ రాష్ట్ర స్థాయి మహాసభకు తెలంగాణ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్య ప్రతినిధులు, వైద్యులు, వైద్య నిపుణులు, ఆసుపత్రి నిర్వాహకులు, ఆరోగ్యరంగ ప్రముఖులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ముఖ్య అతిథులుగా పాల్గొననున్నారు. వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ ప్రత్యేక అతిథిగా హాజరై వైద్యులు, ఆసుపత్రుల సిబ్బందికి కీలకమైన 'వైద్యుల కోసం సైబర్ భద్రత' అంశంపై అవగాహన ఉపన్యాసం ఇవ్వనున్నారు. వైద్య రంగంలోని సమకాలీన అంశాలపై చర్చలుథానాకాన్‌లో భాగంగా నిర్వహించే నిరంతర వైద్య విద్య (జవీజు) కార్యక్రమంలో ఆసుపత్రులలో అగ్నిప్రమాదాల నివారణ, భద్రతా ప్రమాణాలు, రోగి భద్రత, నాణ్యమైన వైద్య సేవలు, ఐసీయూ ప్రోటోకాల్స్‌లో ఆధునిక చికిత్సా విధానాలు, ఆరోగ్య బీమా, వైద్య-చట్టపరమైన అంశాలు, ఆసుపత్రుల శాస్త్రీయ వ్యయ నిర్ధారణ, కొత్త ఆసుపత్రుల ఆర్థిక నిర్వహణ, వైద్య వృత్తిలో నైతిక విలువలు వంటి అంశాలపై ప్రముఖ నిపుణులు ఉపన్యాసాలు, చర్చలు నిర్వహించనున్నారు. ఈ సదస్సు ద్వారా ఆసుపత్రుల నిర్వహణ, నాణ్యతా ప్రమాణాలు, రోగుల భద్రత, చట్టపరమైన అంశాలు, ఆర్థిక నిర్వహణతో పాటు ఆరోగ్యరంగంలో చోటుచేసుకుంటున్న తాజా మార్పులపై వైద్యులు, ఆసుపత్రి నిర్వాహకులకు సమగ్ర అవగాహన కల్పించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. థానా రాష్ట్ర అధ్యక్షుడిగా డాక్టర్ పి. ప్రవీణ్మహాసభ సందర్భంగా డాక్టర్ పి. ప్రవీణ్ 2026--27 సంవత్సరానికి తెలంగాణ ఆసుపత్రులు మరియు నర్సింగ్ హోమ్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా అధికారికంగా బాధ్యతలు స్వీకరించనున్నారు. రాష్ట్ర అధ్యక్ష పదవి వరంగల్‌కు దక్కడం ఈ ప్రాంత వైద్యరంగానికి గర్వకారణమని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే ప్రజారోగ్య పరిరక్షణ, రోగుల భద్రత, వైద్యుల రక్షణకు సంబంధించిన అంశాలపై ప్రత్యేక ప్యానెల్ చర్చ నిర్వహించనున్నారు. ఆసుపత్రులపై దాడుల నిరోధానికి చట్టాల సమర్థవంతమైన అమలు, నకిలీ వైద్యుల నిర్మూలన, నాణ్యమైన వైద్య సేవల బలోపేతానికి అవసరమైన నూతన చట్టాల అమలుపై సిఫార్సులతో రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానం సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ మహాసభను విజయవంతం చేసేందుకు థానా--వరంగల్ అధ్యక్షుడు డాక్టర్ ముక్కా దిలీప్ కుమార్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎల్. నాగేశ్వర్, కోశాధికారి డాక్టర్ వి. నరేష్ కుమార్ ఏర్పాట్లు చేస్తున్నారు.

# కాజీపేట నడిబొడ్డున టీఆర్‌పీ జెండా ఆవిష్కరణ




**కాజీపేట, ఆగస్టు 8 (సుదీక్ష న్యూస్):** కాజీపేట నడిబొడ్డున శనివారం టీఆర్‌పీ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి టీఆర్‌పీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథిగా హాజరై పార్టీ జెండాను ఆవిష్కరించారు. గ్రేటర్ వరంగల్ టీఆర్‌పీ అధ్యక్షుడు అయినవోలు మల్లికార్జున్ శాస్త్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులతో పాటు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులు తీన్మార్ మల్లన్నకు ఘన స్వాగతం పలికారు. పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటం, క్షేత్రస్థాయిలో పార్టీని విస్తరించడంపై నాయకులు చర్చించారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పటేల్ జక్క, హనుమకొండ, వరంగల్ జిల్లాల పార్టీ అధ్యక్షులు, అనుబంధ సంస్థల అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిలి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు రాయబారపు విజయ్ కుమార్, కార్యదర్శి మురారి రమేష్, ప్రచార కార్యదర్శి వెల్డింగ్ మధు, అశోక్, పరమేశ్వర్, ప్రమీల తదితర నాయకులు పాల్గొన్నారు. పార్టీ జెండా ఆవిష్కరణ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ తమ ఉత్సాహాన్ని చాటుకున్నారు.

# కాంగ్రెస్‌కు రోజురోజుకూ పెరుగుతున్న ఆదరణ: డా. కడియం కావ్య

**-రానున్న రోజుల్లో బీజేపీ భూస్థాపితం కావడం ఖాయం**

**- గ్రూపు రాజకీయాలకు తావులేకుండా కాంగ్రెస్ జెండా ఎగరేయడమే లక్ష్యం**

**- కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి**

**- జనగామ జిల్లా కాంగ్రెస్ నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో వరంగల్ ఎంపీ**



**జనగామ, ఆగస్టు 8 (సుదీక్ష న్యూస్):** దేశంలో కాంగ్రెస్ పార్టీకి రోజురోజుకూ ప్రజాదరణ పెరుగుతోందని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య అన్నారు. రానున్న రోజుల్లో బీజేపీ భూస్థాపితం కావడం ఖాయమని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం తథ్యమని ఆమె ధీమా వ్యక్తం చేశారు. జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ, పట్టణ, మండల అధ్యక్షులు, అనుబంధ సంఘాల నూతన కార్యవర్గాల ప్రమాణ స్వీకార మహోత్సవానికి శనివారం డా. కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై రాహుల్‌గాంధీ నిరంతరం పోరాటం చేస్తున్నారని తెలిపారు. పేద విద్యార్థుల సమస్యలు, పేపర్ లీకేజీలు తదితర అంశాలపై పోరాడుతూ ప్రతిపక్షాలను, ప్రజలను ఏకతాటిపైకి తీసుకురావడంలో రాహుల్‌గాంధీ కీలకంగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. పార్లమెంట్‌లో కీలకమైన బిల్లులను "మ్యాగీ నూడిల్స్‌లా రెండు మూడు నిమిషాల్లోనే" ఆమోదిస్తున్నారని కడియం కావ్య విమర్శించారు. బిల్లులపై ఎంపీల అభిప్రాయాలు, ప్రజల ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆరోపించారు. బీజేపీ తన రాజకీయ, వ్యక్తిగత ప్రయోజనాలకు అనుగుణంగా రూపొందించిన బిల్లులను దేశ ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తోందని మండిపడ్డారు. డీలిమిటేషన్ ప్రక్రియను తీసుకురావడం వెనుక బీజేపీ ముందస్తు రాజకీయ లబ్ధి పొందాలనే ఉద్దేశం ఉందని ఎంపీ ఆరోపించారు. అయితే ప్రజాస్వామ్యంలో అంతిమ తీర్పు ప్రజలదేనని అన్నారు. ప్రజల చేతిలో బీజేపీ కూలడం ఖాయమని వ్యాఖ్యానించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు కాంగ్రెస్‌ను దొంగదెబ్బ తీయాలని ప్రయత్నిస్తున్నాయని ఆరోపించిన కడియం కావ్య.. కాంగ్రెస్ శ్రేణులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. గ్రూపు రాజకీయాలకు తావులేకుండా పార్టీ జెండాను ఎగురవేయడమే ఏకైక లక్ష్యంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత గౌరవం ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధతో వరంగల్ ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని కడియం కావ్య అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సుమారు రూ.6,500 కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందన్నారు. జనగామ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురలు లకావత్ ధన్వంతి సమర్థవంతంగా పనిచేస్తున్నారని ఎంపీ ప్రశంసించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన జిల్లా, పట్టణ, మండల, అనుబంధ సంఘాల నాయకులు సమన్వయంతో పనిచేసి పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్ కార్యకర్తలు ఇప్పటి నుంచే క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత విభేదాలు, గ్రూపు రాజకీయాలను పక్కనపెట్టి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం అందరూ ఐక్యంగా కృషి చేయాలని డా. కడియం కావ్య కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షురాలు లకావత్ ధన్వంతి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ రాంబాబు, ూణూా బోర్డు మెంబర్ లక్ష్మీనారాయణ నాయక్, జనగామ మున్సిపల్ చైర్మన్ బాలమణి, స్టేషన్ ఘనపూర్ మున్సిపల్ చైర్మన్ వినయ్, స్టేషన్ ఘనపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్‌రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు, మండల అధ్యక్షులు, డీసీసీ కమిటీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, ట్రెజరర్, అధికార ప్రతినిధులు, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ ఫైర్ ఎన్‌ఓసీలు సమర్పించిన కాలేజీల అనుమతులు రద్దు చేయాలి





**మల్లంపల్లి, 8 (సుదీక్ష న్యూస్) :** ఫేక్ ఫైర్ ఎన్‌ఓసీలు సమర్పించిన ప్రైవేట్ ఇంటర్మీడియట్ కాలేజీల అనుమతులను వెంటనే రద్దు చేసి, యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని బీఆర్ఎస్ మల్లంపల్లి మండల యూత్ అధ్యక్షుడు మొర్రి రాజు యాదవ్ డిమాండ్ చేశారు. హైడ్రా కమిషనర్ ఏ.వి. రంగనాథన్‌తో పాటు ఉన్నతాధికారుల సంతకాలను ఫోర్జరీ చేసి నకిలీ ఫైర్ ఎన్‌ఓసీలు తయారు చేసి ఇంటర్ బోర్డుకు సమర్పించడం తీవ్రంగా ఖండించాల్సిన విషయమన్నారు. సుమారు 40--50 నకిలీ ఎన్‌ఓసీలు గుర్తించినట్లు తెలిపారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని నకిలీ పత్రాలు సమర్పించిన కాలేజీలపై సమగ్ర విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# ప్రపంచ ఆదివాసీ దినోత్సవం -- హక్కులు, అస్తిత్వం, అభివృద్ధికి పిలుపు

**హనుమకొండ, ఆగస్టు 8 (సుదీక్ష న్యూస్):**
ప్రతి సంవత్సరం ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ప్రపంచవ్యాప్తంగా నిర్వహించుకుంటున్నాం. ఆదివాసీ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలు, భాష, జీవన విధానం, హక్కులు, అస్తిత్వాన్ని గుర్తుచేసుకోవడంతో పాటు వారి సమస్యలపై సమాజంలో అవగాహన కల్పించాల్సిన ముఖ్యమైన రోజుగా ఈ దినోత్సవానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. ఆదివాసీ సమాజానికి ప్రకృతితో విడదీయరాని అనుబంధం ఉంది. అడవులు, కొం డలు, నదులు, భూమితో మమేకమై జీవిస్తూ ప్రకృతి పరిరక్షణకు తమ వంతు కృషి చేసిన గొప్ప చరిత్ర ఆదివాసీలకు ఉంది. తరతరాలుగా సంప్రదాయ జ్ఞానాన్ని, సంస్కృతిని, భాషను, ఆచారాలను కాపాడుకుంటూ వస్తున్న ఆదివాసీ సమాజం దేశ సాంస్కృతిక వైవిధ్యంలో కీలక భాగంగా నిలుస్తోంది. అయితే ఆధునిక కాలంలోనూ అనేక ఆదివాసీ కుటుంబాలు విద్య, వైద్యం, ఉపాధి, రహదారులు, తాగునీరు వంటి కనీస సౌకర్యాల కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితులు కనిపిస్తున్నాయి. అభివృద్ధి ఫలాలు ప్రతి ఆదివాసీ కుటుంబానికి సమానంగా అందేలా ప్రభుత్వాలు మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. విద్యతోనే సాధికారతఆదివాసీ యువతకు నాణ్యమైన విద్య అందుబాటులోకి రావాలి. ప్రాథమిక విద్యతో పాటు ఉన్నత విద్య, సాంకేతిక విద్య, వృత్తి విద్యలోనూ వారికి మరిన్ని అవకాశాలు కల్పించాలి. ఉన్నత విద్యను అభ్యసించిన ఆదివాసీ యువతకు వారి ప్రాంతాల్లోనే ఉపాధి అవకాశాలు కల్పించడం ద్వారా వలసలను తగ్గించడంతో పాటు స్థానిక అభివృద్ధికి బాటలు వేయవచ్చు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్యా సదుపాయాలు, ఉపాధి అవకాశాలు, ఆరోగ్య సేవలు అర్హులైన ప్రతి ఆదివాసీ కుటుంబానికి చేరేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆదివాసీ ప్రాంతాల అభివృద్ధిలో స్థానిక ప్రజల అభిప్రాయాలకు, హక్కులకు ప్రాధాన్యత ఇవ్వాలి. సంస్కృతిని కాపాడుకుంటూ అభివృద్ధి వైపు...ఆదివాసీ భాష, సంస్కృతి, సంప్రదాయాలు, కళలు, ఆచారాలు భవిష్యత్ తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. ముఖ్యంగా యువత తమ మూలాలను మరచిపోకుండా ఆధునిక విద్య, సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక అవగాహనతో ముందుకు సాగాలి. చదువుకున్న ప్రతి ఆదివాసీ యువకుడు తన వ్యక్తిగత అభివృద్ధితో పాటు తన సమాజ అభ్యున్నతికి కూడా తోడ్పడాలి. విద్య, చైతన్యం, ఐక్యత ద్వారా సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉంది. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం కేవలం ఉత్సవాలు, కార్యక్రమాలకు పరిమితం కాకుండా ఆదివాసీ హక్కులు, విద్య, ఉపాధి, ఆరోగ్యం, ఆత్మగౌరవం, సమాన అవకాశాల కోసం పునరంకితమయ్యే సంకల్ప దినంగా మారాలి.

మన అస్తిత్వాన్ని కాపాడుకుందాం...
మన సంస్కృతిని నిలబెట్టుకుందాం...
మన హక్కుల కోసం ఐక్యంగా నిలబడదాం...
విద్యతో, చైతన్యంతో అభివృద్ధి వైపు ముందుకు సాగుదాం...
ప్రపంచ ఆదివాసీ దినోత్సవ శుభాకాంక్షలు.



**జై ఆదివాసీ! -- కోరం నందు**
**B.A., M.Sc., B.Ed.**
**కాకతీయ యూనివర్సిటీ**

# సాహిత్యంలో లెజెండ్ గద్దరన్న

**- గద్దర్ వర్ధంతి సభలో జననాట్యమండలి నాయకుడు సంజీవ్**

**- హనుమకొండలో ఘనంగా గద్దర్ 3వ వర్ధంతి సభ**




**హనుమకొండ,ఆగస్టు 8 (సుదీక్ష న్యూస్) :** ప్రజల సమస్యలకు జనం భాష, జనం యాసతో పాటు భౌతికవాద భావజాలాన్ని జోడించి సాహిత్యంలో కొత్త ఒరవడిని సృష్టించిన గొప్ప కవి, కళాకారుడు, ప్రజా యుద్ధ నౌక గద్దర్ అని జననాట్యమండలి నాయకుడు సంజీవ్ అన్నారు. గద్దర్ సాహిత్యంలో ఒక లెజెండ్ అని కొనియాడారు. హనుమకొండ జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో గద్దర్ గళం ఆధ్వర్యంలో, వీసీకే పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జిలుకర శ్రీనివాస్ అధ్యక్షతన శనివారం ప్రజా యుద్ధ నౌక గద్దర్ 3వ వర్ధంతి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జననాట్యమండలి నాయకుడు సంజీవ్ మాట్లాడుతూ గద్దర్ సేవలను స్మరించుకున్నారు. తరతరాలుగా దేశంలో కొనసాగుతున్న దోపిడీకి భూస్వామ్య, పాలక వర్గాల దోపిడీతో పాటు ప్రపంచీకరణ, ప్రైవేటీకరణ తోడై ప్రజల జీవితాలను ఎలా ప్రభావితం చేశాయో గద్దర్ ప్రతి పాటలో ప్రతిబింబించారని సంజీవ్ అన్నారు. ప్రజల అజ్ఞానం, మూఢనమ్మకాలు, పాలకుల దోపిడీ, పోలీసుల వ్యవహారశైలిపై ప్రజల భాషలో, వివిధ భాషల్లో పాటలు పాడుతూ ప్రజలను చైతన్యపరిచిన గొప్ప కళాకారుడు గద్దర్ అని పేర్కొన్నారు. గద్దర్ అజ్ఞాతంలో ఉన్న సమయంలో తన అన్న కోసం మూడు సంవత్సరాల పాటు ఆటో నడిపిన విషయాన్ని సంజీవ్ ఆవేదనతో గుర్తుచేసుకున్నారు. సాంస్కృతిక ఉద్యమంలో నిర్మాణాత్మకమైన సమస్యలను గద్దర్ తన రచనల్లో ప్రతిబింబించారని తెలిపారు. సామ్రాజ్యవాదం, అమెరికా దోపిడీ నుంచి కార్మికులు, కర్షకులు, మహిళలు, కూలీలు, తల్లుల త్యాగాలు, విద్యార్థుల పోరాటాల వరకు ఏ వర్గాన్నీ విస్మరించకుండా తన పాటల ద్వారా ప్రజలను చైతన్యపరిచారని అన్నారు. ప్రజల విముక్తి కోసం గద్దర్ తన జీవితాంతం పోరాటం చేశారని సంజీవ్ పేర్కొన్నారు. వివిధ వర్గాల సమస్యలను ప్రతిబింబిస్తూ గద్దర్ పాడిన పాటలను సంజీవ్ స్వయంగా ఆలపించడంతో సభ ఉత్తేజభరితంగా సాగింది. ఈ సందర్భంగా పలువురు వక్తలు గద్దర్ ప్రజా ఉద్యమానికి, సాహిత్యానికి, సాంస్కృతిక రంగానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. గద్దర్ ఆశయాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై సాంస్కృతిక ఉద్యమాలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక

# యువత బంగారు భవితకు తోడ్పడుతున్న సిద్దిపేట ఐటీ టవర్‌లోని టాస్క్

**సిద్దిపేట :** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), ఇతర టెక్నాలజీ అనేక రంగాలపై ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపుతున్న రోజులివి. ఆధునిక విజ్ఞానం కొత్తపుంతలు తొక్కుతున్న తరుణంలో ఆ స్థాయిలో వినియోగానికి నవ తరం సిద్ధంగా ఉండాలి. ఐటీతో పాటు ఇతర విభాగాల్లో రాణించాలంటే ప్రతి ఒక్కరూ ఆధునిక సాంకేతికతకు సంబంధించిన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి. అయితే ఇంజినీరింగ్, డిగ్రీ, ఆపై స్థాయిలో అర్హతలు కలిగిన అభ్యర్థులు అనేక మంది విద్యార్థులు ప్రతి సంవత్సరం పట్టాలు పుచ్చుకొని ఉద్యోగాల కోసం కంపెనీల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు.ఇలా స్థలు పడుతున్న యువతకు మార్గదర్శనం చేయడంలో సిద్దిపేట ఐటీ టవర్‌లోని టాస్క్ (తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ – నాలెడ్జి) ప్రాంతీయ కార్యాలయం కీలకంగా మారింది. ఈ ఏడాది జూన్‌లో ఏఐ తొలి



బ్యాచ్‌కి శ్రీకారం చుట్టింది. కాగా ఈ నెల 12 నుంచి వివిధ సాంకేతిక అంశాల మేళవింపుగా కోర్సు నిర్వహించనుండటం విశేషం.మరిన్ని బ్యాచ్‌లను విస్తరించాలని నిర్ణయం : పట్టభద్రులైన యువత నైపుణ్యం ఉన్న ఉద్యోగులను ఆశించే కంపెనీలను సమన్వయం చేయడంలో టాస్క్ కీలకపాత్ర పోషిస్తోంది. జూన్‌లో ఏఐ కోర్సు నిర్వహించగా 56 మంది హాజరయ్యారు. వీరిలో ఇప్పటికే 29 మంది స్థానిక ఐటీ టవర్ సహా హైదరాబాద్ తదితర చోట్ల కొలువులు సాధించారు. ఇదే స్ఫూర్తితో మరిన్ని బ్యాచ్‌లను విస్తరించాలని నిర్ణయించారు. మరోవైపు వివిధ సాంకేతిక అం శాలకు అనుగుణంగా కోర్సులు నిర్వహి స్తున్నారు. ఏటా టాస్క్ ప్రాంతీయ కార్యాల యంలో 15 వరకు బ్యాచ్‌లు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వెయ్యి మంది వరకు శిక్షణ పొందుతున్నారు. వారిలో సుమారు 50 శాతం మేర ఉద్యోగాలు సాధిస్తున్నారు.శిక్షణలోని ప్రధాన అంశాలివే : ప్రాథమిక అంశాలు, ప్రాంప్ట్ ఇంజినీరింగ్, అడ్వాన్స్డ్ ఎంఎస్ ఆఫీస్, డ్యాష్‌బోర్డు అనలైసిస్ యూజింగ్ ఏఐ టూల్స్, ఏఐ ఆధారంగా రెజ్యూమె తయారీ, మిషన్ లెర్నింగ్, ఏఐ టూల్స్ ఉపయోగాలు, క్రియేట్ ఓన్ చాట్‌బాట్, స్క్రిప్ట్ రైటింగ్, ప్రభుత్వ, పోటీ పరీక్షల సన్నద్ధతలో భాగంగా ఏఐ టూల్స్?ను ఎలా వినియోగించా లి అనే విషయంపై తరగతులు బోధిస్తున్నా రు.వాటితో పాటు జావా, జావ స్క్రిప్ట్, పైథాన్, ఏడబ్ల్యూఎస్, ఫ్రంట్ ఎండ్ టెక్నాలజీ, ఐవోటీ, డాటాబేస్ డిజైన్, కమ్యూనికేషన్, సాఫ్ట్, ఇంటర్వ్యూ స్కిల్స్, అప్టిట్యూడ్? – రీజనింగ్, కంపెనీలకు అనుగుణంగా శిక్షణ ఇస్తున్నారు. నిత్యం 3 గంటల బోధన, మిగిలిన సమయంలో సాధన ఉంటుంది.ఇలా రిజిస్ట్రేషన్ చేసుకోండి : ఇక్కడ శిక్షణ పొందాలనుకునే అభ్యర్థులు ఏదైనా డిగ్రీ పూర్తి చేసి ఉండాలి. ఈ నెల 11లోపు నామమాత్రపు రుసుముతో నేరుగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. శిక్షణలో భాగంగా ఎలాంటి ఫీజులు ఉండవు.

## హైదరాబాద్ జలమండలి మొబైల్ అప్లికేషన్‌లో సాంకేతిక సమస్య

**హైదరాబాద్, ఆగస్టు 8 :** హైదరాబాద్ జలమండలి సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. ఈ మొబైల్ అప్లికేషన్ ద్వారా ట్యాంకర్ బుకింగ్ చేసుకునే సేవలకు తాత్కాలిక అంతరాయం ఏర్పడిందని జలమండలి అధికారులు తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి జలమండలి సాంకేతిక బృందం చర్యలు చేపట్టిందని వివరించారు. ద్వారా ట్యాంకర్ బుకింగ్ సేవలు యథావిధిగా




కొనసాగిస్తున్నట్లు జలమండలి అధికారులు తెలిపారు.జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా కూడా ట్యాంకర్ బుకింగ్ చేసుకునే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. ఈ మొబైల్ అప్లికేషన్ సేవలు పునరుద్ధరించే వరకు , వెబ్‌సైట్ సేవలను వినియోగించుకోవాలని వినియోగదారులకు సూచించారు. సాంకేతిక సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించి మొబైల్ అప్లికేషన్ సేవలను పునరుద్ధరించేందుకు చర్యలు చేపడతామని చెప్పుకొచ్చారు. తాత్కాలిక అంతరాయంపై వినియోగదారులు సహకరించాలని జలమండలి అధికారులు విజ్ఞప్తి చేశారు.

## పెద్ది సుదర్శన్ కుటుంబానికి కేసీఆర్ అండ.. రూ.2.25 కోట్ల ఆర్థిక సాయం



**హైదరాబాద్, ఆగస్టు 8:** దివంగత నేత పెద్ది సుదర్శన్ రెడ్డి కుటుంబానికి బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అండగా నిలిచారు. పెద్ది కుటుంబానికి పార్టీ తరఫున రూ. 2.25 కోట్ల ఆర్థిక సాయాన్ని అందజేశారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఇద్దరు పిల్లలకు చెరో కోటి రూపాయలు, వృద్ధాప్యంలో ఉన్న వారి తల్లి అమృతమ్మ బాగోగుల కోసం మరో రూ.25 లక్షలు ఇచ్చి అండగా నిలవాలని అధినేత నిర్ణయించారు. అంతటితో కాకుండా పిల్లల భవిష్యత్తు, వారి చదువు తదితర కుటుంబ సంక్షేమానికి సంబంధించి పార్టీ నిరంతరం పర్యవేక్షిస్తూ అండగా నిలుస్తుందని కేసీఆర్ భరోసా ఇచ్చారు.పార్టీ సీనియర్లు, వరంగల్ జిల్లా ముఖ్య నేతలతో చర్చించిన అనంతరం కేసీఆర్ ఈ నిర్ణయం తీసుకున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి దశదినకర్మల కార్యక్రమాలు ముగిసిన తర్వాత జిల్లా పార్టీ ముఖ్యులు కూర్చొని వారి కుటుంబానికి సంక్షేమ కార్యక్రమాలకు సంబంధించిన నిర్ణయాలు తీసుకుంటారని, ఎల్లకాలం వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ భరోసా ఇచ్చారు.

# పోలీసుల విచారణలో ఉదయ్‌కృష్ణారెడ్డి పొంతనలేని సమాధానాలు

**హైదరాబాద్, ఆగస్టు 8 :** నేషనల్ పోలీస్ అకాడమీలో మహిళా ట్రైనీ ఐపీఎస్‌ను లైంగికంగా వేధించిన కేసులో నిందితుడు ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డి రెండు రోజుల పోలీసు కస్టడీ శుక్రవారంతో ముగిసింది. ఈ కేసు తీవ్రత దృష్ట్యా వుమెన్ సేఫ్టీ వింగ్ డీసీపీ లావణ్యానాయక్ ఆధ్వర్యంలో నిందితుడిని రెండు రోజులపాటు పోలీస్ కస్టడీకి తీసుకొని అత్తాపూర్ పీఎస్‌లో విచారించారు. విచారణలో పొంతనలేని సమాధానాలు : కస్టడీలో ఉదయ్‌కృష్ణారెడ్డి వద్ద సూసైడ్‌నోట్‌లో రాసిన అంశాలను ప్రస్తావించగా ఏం గుర్తులేదని సమాధానమిచ్చి నట్లుగా తెలిసింది. మొదటి రోజు పోలీసులకు సహకరించినట్లు కనిపించినా, రెండోరోజు మాత్రం పొంతన లేకుండా మాట్లాడినట్లుగా తెలిసింది. కనిపించకుండా పోయిన ఐఫోన్ ఎక్కడుందో తెలియ



దని, అది ఎక్కడో పడిపోయిందని, ఇన్?స్టా పోస్టుల గురించి ఆరా తీయగా మర్చిపోయానని చెప్పినట్లు సమాచారం.పోలీసు అధికారులపై న్యాయమూర్తికి ఫిర్యాదు : విచారణ జరుగుతున్నప్పుడు అన్ని విషయాలు గుర్తుతెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నానంటూ ఉదయ్?కృష్ణారెడ్డి కొంతసేపు పోలీసులను ఏమార్చినట్లుగా తెలిసింది. పదేపదే తాను అమాయకుడినని నిందితుడు చెప్పినట్లు సమాచారం. కస్టడీలో ప్రశ్నలను ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై ఉదయ్ కృష్ణారెడ్డి ముందుగానే సిద్ధమై వచ్చినట్లుగా సమాచారం. దీంతో మరోమారు కస్టడీ కోరుతూ పోలీసులు ఉప్పరపల్లి న్యాయస్థానంలో పిటిషన్‌ను దాఖలు చేసి నిందితుడిని హాజరుపర్చారు. కస్టడీలో పోలీసులు చాలా అభ్యంతరకరంగా మాట్లాడారని ఉదయ్‌కృష్ణారెడ్డి కన్నీటి పర్యంతమైనట్లుగా తెలిసింది. తనను కొంతమంది పోలీసు అధికారులు బెదిరించారని న్యాయమూర్తికి ఫిర్యాదు చేసినట్లుగా సమాచారం. కోర్టులో విచారణ అనంతరం ఉదయ్ కృష్ణారెడ్డిని జైలుకు తరలించారు.

# అమ్మాయిలూ.. ఆ ఆఫర్ల వలలో పడకండి

**హైదరాబాద్, ఆగస్టు 8 :** అమ్మాయిలూ.. రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వలలో పడకండి.. జాగ్రత్త అని హైదరాబాద్ నగర పోలీసు కమిషనర్ సజ్జనార్ హెచ్చరించారు. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రెంట్ బాయ్‌ఫ్రెండ్ ఆఫర్ల వెనుక సైబర్ మోసం ఉందని వ్యాఖ్యానించారు. ఈ మేరకు సజ్జనార్ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. అమ్మాయిలు, యువతులే టార్గెట్‌గా సైబర్ కేటుగాళ్లు కొత్త డేటింగ్ పేరుతో ట్రాప్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇన్‌స్టాగ్రామ్, టెలిగ్రామ్, ఫేస్‌బుక్‌లో ఆకర్షణీయమైన పోస్టర్లతో సైబర్ క్రిమినల్స్ యువతులకు వల వేస్తున్నారని తెలిపారు. “ అంటూ డిస్కౌంట్ ఆఫర్లు ప్రకటించారని చెప్పుకొచ్చారు. కాఫీ డేట్ – రూ.499, సినిమా డేట్ – రూ.1,249 అంటూ ప్యాకేజీలు ప్రకటించారని తెలిపారు. షాపింగ్, ఈవెంట్లు, పెళ్లిళ్లకు తోడుగా వస్తామంటూ వివిధ ధరలతో సైబర్ క్రిమినల్స్ ఆఫర్లు ఇచ్చారని వెల్లడించారు.తియ్యటి మాటలతో మోసం.. పదిగంటల ఫుల్ డే ప్యాకేజీ రూ.4,499



అంటూ సైబర్ కేటుగాళ్లు ప్రచారం చేశారని సీపీ సజ్జనార్ తెలిపారు. ఏఐతో రూపొందించిన లేదా ఇంటర్నెట్ నుంచి సేకరించిన హ్యాండ్సమ్ యువకుల ఫొటోలతో ఫేక్ ప్రొఫైల్స్ సృష్టించారని చెప్పుకొచ్చారు. ఈ మెసేజ్ చేసిన అమ్మాయిలతో తియ్యటి మాటలతో చాటింగ్ చేస్తారని.. ఆపై అసలు మోసం ఉంటుందని అన్నారు. బుకింగ్ కన్ఫర్మేషన్, సెక్యూరిటీ డిపాజిట్, అడ్వాన్స్ పేరుతో డబ్బులు వసూలు చేస్తారని చెప్పుకొచ్చారు. డిజిటల్ వాలెట్లు, క్యూఆర్ కోడ్ల ద్వారా వేలాది రూపాయలను సైబర్ కేటుగాళ్లు దోచుకుంటున్నారని వెల్లడించారు.వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దు..డబ్బులు తీసుకున్న తర్వాత అకౌంట్లు బ్లాక్ చేసి సైబర్ క్రిమినల్స్ మాయం అవుతారని సీపీ సజ్జనార్ హెచ్చరించారు. చాటింగ్ సమయంలో సేకరించిన ఫోన్ నంబర్లు, ఫొటోలతో బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడే అవకాశం ఉందని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులను నమ్మి నేరుగా కలిస్తే ట్రాప్ చేసే ప్రమాదం ఉంటుందని తెలిపారు. ఇలాం టి మోసపూరిత ప్రకటనలపై హైదరా బాద్ సైబర్ క్రైమ్ పోలీసులు ప్రత్యేకంగా దృష్టి సారిం చారని వివరించారు. మోసాలకు పాల్పడుతున్న సైబర్ క్రిమినల్స్‌పై వేగంగా దర్యాప్తు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఆకర్షణీయమైన ఆఫర్లను చూసి ముందస్తుగా ఒక్క రూపాయి కూడా చెల్లించొద్దని వార్నింగ్ ఇచ్చారు. అపరిచిత వ్యక్తులతో చాటింగ్, వ్యక్తిగత వివరాలు, ఫొటోలు షేర్ చేయొద్దని సూచించారు. తల్లిదండ్రులు కూడా పిల్లల సోషల్ మీడియా, ఆన్‌లైన్ పరిచయాలపై అప్రమత్తంగా ఉండాలని సీపీ సజ్జనార్ సూచించారు.

## తెలంగాణలో మద్యం ధరలు పెంపు




**హైదరాబాద్, ఆగస్టు 8 :** తెలంగాణలో త్వరలోనే మద్యం ధరలు పెరిగే అవకాశం కనిపిస్తోంది. మద్యం తయారీ వ్యయం గణనీయంగా పెరిగిన నేపథ్యంలో తమకు చెల్లించే బేసిక్ ప్రైస్‌ను సవరించాలని డిస్టలరీలు ప్రభుత్వాన్ని కోరాయి. ఈ విజ్ఞప్తులను పరిశీలించిన ఉన్నతస్థాయి ప్రైస్ ఫిక్సేషన్ కమిటీ.. మద్యం ధరలను సుమారు 8 నుంచి 10 శాతం వరకు పెంచవచ్చని సిఫారసు చేస్తూ నివేదిక సిద్ధం చేసినట్లు సమాచారం. దీనికి తోడు ప్రభుత్వ ఆదాయాన్ని పెంచే ఉద్దేశంతో ఎక్సైజ్ డ్యూటీని కూడా పెంచే అంశాన్ని అబ్కారీ శాఖ పరిశీలిస్తోంది. కరెంట్, రవాణా చార్జీలు, గ్లాస్ బాటిళ్లు, కార్టన్ బాక్సుల ధరలు పెరగడంతోపాటు మద్యం తయారీకి ఉపయోగించే రెక్టిఫైడ్ స్పిరిట్, ధాన్యాల వంటి ముడిసరుకుల వ్యయం కూడా పెరిగిందని డిస్టలరీలు ఎక్సైజ్ శాఖ దృష్టికి తీసుకెళ్లాయి. కూలీల వేతనాలు పెరగడంతో పాత ధరలకే డిపోలకు మద్యం సరఫరా చేయడం కష్టంగా మారిందని, బేసిక్ ప్రైస్‌ను పెంచాలని కోరాయి.

## రాజస్థాన్ -- హైదరాబాద్ డ్రగ్స్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్ గుట్టురట్టు

**హైదరాబాద్, ఆగస్టు 8 :** రాజస్థాన్ -- హైదరాబాద్ డ్రగ్స్ ట్రాఫికింగ్ నెట్‌వర్క్ గుట్టురట్టయింది. తెలంగాణ ఈగల్ ఫోర్స్ భారీ ఆపరేషన్‌లో రెండు వేర్వేరు కేసుల్లో ఏడుగురిని ఈగల్ అధికారులు అరెస్ట్ చేశారు. నిందితుల దగ్గరి నుంచి 1.031 కిలోల నల్లమందును (ఓపీయం) స్వాధీనం చేసుకున్నారు. మరో 25 గ్రాముల మెఫెడ్రోన్ సీజ్ చేశారు. మియాపూర్, సైదాబాద్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కేసులు నమోదు చేశారు. రాజస్థాన్ కేంద్రంగా హైదరాబాద్‌కు ఈ ముఠా డ్రగ్స్ సరఫరా చేస్తోంది. సప్లయర్లు, మధ్యవర్తులు, కొరియర్లు, డెలివరీ ఏజెంట్లతో ఈ నెట్‌వర్క్ నడిపిస్తున్నట్లు గుర్తించారు. ప్రైవేట్ బస్సులు, రైళ్లు, కార్ల ద్వారా డ్రగ్స్ తరలించారు. డ్రగ్స్ లావాదేవీలకు డిజిటల్ కమ్యూనికేషన్, యూపీఐ ట్రాన్సాక్షన్లు కొనసాగిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది.2023 నుంచి రాజస్థాన్ లింక్ ఉన్న 78 డ్రగ్స్ ట్రాఫికింగ్ ప్రయత్నాలను తెలంగాణ పోలీసులు అడ్డుకున్నారు. యువతను కొరియర్లు, డెలివరీ ఏజెంట్లుగా ఈ డ్రగ్ ముఠాలు వాడుతున్నాయి.



రాజస్థాన్ లింక్ నెట్‌వర్క్‌లలో తరచుగా వీణ, ఓపీయం, డోడా చూరా గుర్తించారు. మియాపూర్ కేసులో రాజస్థాన్‌కు చెందిన మహేందర్ కుమావత్‌కు డ్రగ్స్ పంపించారు. బెంగళూరు మీదుగా హైదరాబాద్‌కు డ్రగ్స్ తరలించినట్లు దర్యాప్తులో వెల్లడించారు. డ్రగ్స్ తరలింపులో వీ= ట్రావెల్స్ డ్రైవర్ కూడా ఉపయోగించారు. నిందితుల నుంచి మొబైల్ ఫోన్లు, నగదు, వాహనాలు, ఇతర సామగ్రి స్వాధీనం చేసుకున్నారు. రాజస్థాన్ నుంచి తెలంగాణకు డ్రగ్స్ సరఫరా చేస్తున్న విస్తృత నెట్‌వర్క్‌పై ఈగల్ ఫోర్స్ దర్యాప్తు చేస్తోంది.

# హైడ్రాలో ఉద్యోగాల కోసం వస్తే అవమానిస్తారా.

**హైదరాబాద్, ఆగస్టు 8:** హైడ్రాలో డ్రైవర్ పోస్టుల భర్తీకి వచ్చిన నిరుద్యోగులను అవమానించడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. విద్యార్థులు, నిరుద్యోగులు అంటే ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష అంటూ మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేస్తూ.. 32 నెలలు దాటినా ఇచ్చిన హామీని నిలబెట్టుకోలేదని దుయ్యబట్టారు.‘విద్యార్థులు, నిరుద్యోగులు అంటే మీ ప్రభుత్వానికి ఎందుకు ఇంత కక్ష రేవంత్ రెడ్డి అధికారం కోసం ఎన్నికల సమయంలో విద్యార్థులు, నిరుద్యోగులను నెత్తిన పెట్టుకున్నారు. ఉద్యోగాలు ఇస్తామని హామీలు గుప్పించారు. ఇప్పుడు అదే నిరుద్యోగులు ఉద్యోగాల కోసం రోడ్ల మీదకు వస్తే వారి పట్ల ఇంత కర్కశంగా వ్యవహరిస్తారా? హైడ్రాలో కేవలం 150 డ్రైవర్ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇస్తే వేలాది మంది నిరుద్యోగులు దరఖాస్తు చేసుకునేందుకు తరలివచ్చారు. ఇది




నిరుద్యోగుల తప్పా? లేక ఉద్యోగాలు కల్పించడంలో విఫలమైన మీ ప్రభుత్వం తప్పా? ఇంజినీరింగ్ చదివిన విద్యార్థులను ముఖ్యమంత్రి స్థాయిలో ‘క్రిమినల్ వేస్ట్’ అని అవమానించడం, ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులను అధికారులు దుర్భాషలాడటం చూస్తుంటే ‘యథా రాజా.. తథా అధికారులు’ అన్న సామెత గుర్తుకొస్తోంది. అధికారుల నోటివెంట ఇలాంటి మాటలు రావడం మరింత బాధాకరం. ఉద్యోగం కోసం వచ్చిన యువతను గౌరవంగా చూడాల్సిన అధికారులు వారినే అవమానిస్తే ఇక ఈ ప్రభుత్వం ఎవరి కోసం పనిచేస్తున్నట్టు?అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. 32 నెలలు దాటింది, ఆ హామీ ఏమైంది?’ అని ప్రశ్నించారు.‘రెండు లక్షల ఉద్యోగాలు నిజంగా భర్తీ చేసి ఉంటే.. ఈరోజు 150 డ్రైవర్ పోస్టుల కోసం వేలాది మంది నిరుద్యోగులు ఇలా క్యూలలో నిలబడాల్సిన పరిస్థితి వచ్చేదా? నీ రెండు లక్షల ఉద్యోగాల హామీ బోగస్. నీ జాబ్ క్యాలెండర్ బోగస్. నిరుద్యోగులకు నువ్వు ఇచ్చిన హామీలు బోగస్. మీ పాలనలో ఉద్యోగాల కోసం ఎదురు చూస్తున్న యువతలో నిరాశ పెరుగుతోంది. నోటిఫికేషన్లు సక్రమంగా రాకపోవడంతో పీజీ, పీహెచ్డీ వంటి ఉన్నత విద్య చదివిన యువత కూడా చిన్నచిన్న పోస్టుల కోసం పోటీ పడాల్సిన దుస్థితి ఏర్పడింది. ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం. ఉద్యోగాలు ఇవ్వాల్సిన ప్రభుత్వం.. జాబ్స్ ఇవ్వడం లేదు. భరోసా ఇవ్వాల్సిన ముఖ్యమంత్రి ఏకంగా విద్యార్థులపైనే అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారు. రేవంత్ రెడ్డి.. నిరుద్యోగులు మీపై జాలి అడగడం లేదు. మీరు ఇచ్చిన హామీలను అమలు చేయాలని అడుగుతున్నారు. ఉద్యోగం అడగడం నేరం కాదు. ప్రశ్నించడం నేరం కాదు. ప్రభుత్వాన్ని నిలదీయడం నేరం కాదు. ఉద్యోగాలు ఇవ్వలేని ప్రభుత్వం కనీసం ఉద్యోగం కోసం వచ్చిన నిరుద్యోగులను గౌరవించడం నేర్చుకోవాలి. ఉద్యోగాల కోసం వచ్చిన నిరుద్యోగులపై అనుచితంగా, అసభ్యంగా మాట్లాడిన అధికారులపై వెంటనే క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలి. వారిని అవమానించినందుకు విద్యార్థి, నిరుద్యోగలోకానికి ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి’ అంటూ ఎక్స్‌లో హరీశ్ రావు పోస్ట్ చేశారు.

నేటి సుదీక్ష
SUDIKSHA TELUGU DAILY తెలుగు దినపత్రిక



# శత్రువుల కోసం పదడుగులు ముందే ఉంటా



**విజయవాడ, ఆగస్టు 8:** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఇన్‌ఛార్జిగా బుద్దా వెంకన్న ప్రమాణ స్వీకారం చేశారు. ప్రమాణస్వీకారంతో పాటు బుద్దా వెంకన్న జన్మదిన వేడుకలను కూడా టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు నాయుడు, లోకేశ్‌కు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మాజీ పార్లమెంట్‌సభ్యుడు ఈ నియోజకవర్గాన్ని చిన్నాభిన్నం చేశారని విమర్శించారు. పార్టీ కోసం నాలుగడుగులు వెనక్కి, శత్రువు కోసం పది అడుగులు ముందుంటామని తెలిపారు. 2009లో వెల్లంపల్లి శ్రీనివాస్ రాజకీయాల్లోకి వచ్చారని వెంకన్న తెలిపారు. శ్రీనివాస్ రాజకీయ నేత కాదని... పైరవీలు చేసుకునే పైరవీల నాయకుడంటూ ధ్వజమెత్తారు. 'నువ్వు రాజకీయ ఊసరవెల్లివి.. నిన్ను పుచ్చిపోయిన వంకాయలతో మీ నాయకులే కొడతారు. నువ్వు కొబ్బరి చిప్పల దొంగవి.. తెలుగుదేశం పార్టీ నాయకులు, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేశ్ మీద పిచ్చి పిచ్చి మాటలు మాట్లాడితే మాత్రం ఊరుకునేది లేదు' అంటూ బుద్దా వెంకన్న హెచ్చరించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఎంపీ కేశినేని చిన్ని, తూర్పు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గద్దె అనురాధ, కార్పొరేషన్ ఛైర్మన్ పట్టాభి, పొలిట్ బ్యూరో సభ్యులు షరీఫ్, కార్పొరేషన్ ఛైర్మన్లు, నాయకులు, టీడీపీ శ్రేణులు హాజరయ్యారు.

# మన్యం జిల్లాలో గిరిజన సంఘాల బంద్ - జీవో నెంబర్ 3 పునరుద్ధరించాలని డిమాండ్

**అల్లూరి సీతారామరాజు జిల్లా :** ఆదివాసీల చట్టాల పరిరక్షణ, జీవో నెంబర్ 3 పునరుద్ధరణే ధ్యేయంగా గిరిజన జేఏసీ, ఆదివాసీ సంఘాలు పిలుపునిచ్చిన రాష్ట్రవ్యాప్త మన్యం బంద్ ఏజెన్సీ ప్రాంతాల్లో ఉద్రిక్తంగా కొనసాగుతోంది. అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రమైన పాడేరులో ఉదయం నుంచే నిరసనల పర్వం మొదలైంది. పలు ఆదివాసీ సంఘాల నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యలో స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ జంక్షన్‌కు చేరుకుని రోడ్డుపై బైఠాయించారు. బంద్ ఉద్రిక్తత - వాహనాల నిలిపివేత: నిరసనకారులు రోడ్డుకు అడ్డంగా కూర్చోవడంతో ఆర్టీసీ బస్సులు, ప్రైవేటు వాహనాల రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. గిరిజన ఉద్యోగాల్లో 100 శాతం రిజర్వేషన్లు కల్పించే జీవో 3కి ప్రత్యామ్నాయంగా వెంటనే కొత్త జీవో జారీ చేయాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. ఎన్నికల




సమయంలో సీఎం చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నెరవేర్చాలని, 1/70 చట్టాన్ని పక్కాగా అమలు చేయాలని నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీస్ బలగాలు మోహరించాయి. నిరసనకారులను రోడ్డుపై నుంచి అడ్డు తప్పించేందుకు పోలీసులు ప్రయత్నించడంతో స్వల్ప ఉద్రిక్తత చోటు చేసుకుంది. అనంతరం పోలీసులు ఆర్టీసీ బస్సులు, ఇతర వాహనాలు ముందుకెళ్లేలా చేశారు. అయితే, బంద్ కారణంగా ప్రయాణికులు ఎవరూ లేకుండానే బస్సులన్నీ ఖాళీగా వెళ్లాయి.వర్షంలోనూ కొనసాగిన ఆందోళనలు: జిల్లాలోని జి.మాడుగుల, పెదబయలు, ముంచంగిపుట్టు, అరకులోయ, డుంబ్రిగూడ, హుకుంపేట మండలాల్లో బంద్ కొనసాగుతోంది. ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నిర్వాహకులు రోడ్డుపైనే బైఠాయించి బంద్ నిర్వహించారు. ఆదివాసీ అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ కార్యవర్గ సభ్యులు పి. అప్పలనరస, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ధర్మన్నపడాల్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సుందర్ రావు, గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.పోలవరం ఏజెన్సీలోనూ బంద్: మరోవైపు పోలవరం జిల్లా పరిధిలోని రంపచోడవరంలోనూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో బంద్ కొనసాగుతోంది. ఆదివాసీ చట్టాలను పక్కాగా అమలు చేయాలని డిమాండ్ చేస్తూ గిరిజన నేతలు ప్రదర్శనలు నిర్వహించారు. మన్యంలో బంద్ కారణంగా వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు.

# మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం

**అనంతపురం జిల్లా:** మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల ఉపాధ్యాయులు భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. మూడు జిల్లాల నుంచి కర్నూలుకు చేరుకున్న టీచర్లు ఆత్మగౌరవ ప్రదర్శన పేరుతో కదం తొక్కారు. కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహిస్తున్నారు. టీచర్లపై రాజకీయాలు తగవంటూ హితవు: మెగా డీఎస్సీ 2025పై వైఎస్సార్సీపీ చేస్తున్న తప్పుడు ఆరోపణలపై ఉపాధ్యాయులు భగ్గుమన్నారు. కడప, కర్నూలు, అనంతపురం జిల్లాల నుంచి కర్నూలుకు భారీగా తరలివచ్చిన టీచర్లు కొండారెడ్డి బురుజు వద్ద వైఎస్సార్సీపీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజు ఎక్కి తమ నియామకాలపై చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండించారు.వాస్తవాలు వివరించినా పదేపదే వైఎస్సార్సీపీ తప్పుడు ఆరోపణలు చేస్తుందని



ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయ నియామకాలపై కుట్రలు తగవంటూ, ప్లకార్డులు ప్రదర్శించారు. టీచర్లపై రాజకీయాలు తగవంటూ హితవు పలికారు. మెగా డీఎస్సీ నియామకాలపై కుట్రలు చేసిన వారికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.భారీ ర్యాలీగా బయల్దేరిన ఉపాధ్యాయులు: అనంతరం కొండారెడ్డి బురుజు నుంచి కర్నూలు జిల్లా ఉపాధ్యాయులు ర్యాలీగా బయలుదేరా రు. ఒక్కసారిగా టీచర్లంతా రోడ్డుపైకి రావ డంతో రహదారులు కిక్కిరిశాయి. టీచర్లుగా పాఠాలు చెప్పడమే కాదు తమపై కుట్రలు చేస్తే గుణపాఠం కూడా చెబుతామంటూ నినదించారు.తొలి సంతకంతో 16 వేలకు పైగా ఉద్యోగాలు: మెగా డీఎస్సీపై వైఎస్సార్సీపీ కుట్రలను తిప్పి కొట్టేందుకే ఇవాళ చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని కళ్యాణ దుర్గం నియోజకవర్గానికి చెందిన ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే, ఓర్చుకోలేని వైఎస్సార్సీపీ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16,000కు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైఎస్సార్సీపీ తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు.

# కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలనే బలితీసుకుంటున్నారు

**అమరావతి, ఆగస్టు 8:** రెండేళ్లలో సంక్షేమం, అభివృద్ధే ధ్యేయంగా సుపరిపాలన అందిస్తున్నా మని మంత్రి సవిత అన్నారు. (శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీ ఆశీస్సులతో, సీఎం చంద్రబాబు విజన్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సహకారం, నారా లోకేశ్ కష్టంతో రాష్ట్రం ముందుకు సాగుతోందని తెలిపారు. గత ప్రభుత్వంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణం, పోలవరం పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నామని చెప్పారు. గతంలో 151 సీట్లతో అధికారంలో ఉండి రాష్ట్రాన్ని విధ్వంసం చేసిన వైసీపీ ఒక 'గొడ్డలి పార్టీ', 'క్రిమినల్ పార్టీ' అంటూ వ్యాఖ్యానించారు.గొడ్డలి పార్టీ అధినేత జగన్‌మోహన్



రెడ్డి.. కుర్చీ కోసం సొంత పార్టీ కార్యకర్తలను, నేతలనే బలితీసుకుంటున్నారని మంత్రి తెలిపారు. వైఎస్ వివేకానందరెడ్డి హత్య నుంచి సుధాకర్, అమర్‌నాథ్ గౌడ్, దళిత బిడ్డ డోర్ డెలివరీ ఘటనలే గత ప్రభుత్వ అరాచకాలకు నిదర్శనమన్నారు. దేవరపల్లిలో మునేశ్వరరావు, పలాసలో దానయ్య యాదవ్, పెంటపాడులో సింగయ్య, కడపలో దస్తగిరి, మాచర్లలో చెన్నారెడ్డి, ఇబ్రహీంపట్నంలో భార్గవ్ బాధితులుగా మారారని చెప్పుకొచ్చారు.

# తిరుపతి సోనోవిజన్ షాపులో రూ.2 కోట్ల విలువైన ఫోన్ల చోరీ




**తిరుపతి, ఆగస్టు 08:** నగరంలోని అన్నమయ్య సర్కిల్ వద్ద ఉన్న సోనోవిజన్ షాపులో శుక్రవారం అర్ధరాత్రి భారీ చోరీ జరిగింది. 50 యాపిల్ ఐఫోన్లు, ఇతర కంపెనీలకు చెందిన మరో 200 సెల్ ఫోన్లతోపాటు పలు ఎలక్ట్రానిక్ వస్తువులను అపహరించారు. శనివారం ఉదయం షాపు తెరిచి లోపలికి వెళ్లిన సిబ్బందికి.. వస్తువులు చోరీ అయినట్లు గుర్తించారు. దీంతో ఎస్వీ యూనివర్సిటీ పోలీసులకు సిబ్బంది ఫిర్యాదు చేశారు. ఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు.అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో సోనోవిజన్ షాపుతోపాటు పరిసర ప్రాంతాల్లోని సీసీ టీవీ కెమెరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు. చోరీకి గురైన వస్తువుల విలువ దాదాపు రూ. 2 కోట్లు ఉంటుందని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో షాపు సిబ్బంది స్పష్టం చేశారు.

# అమరావతిని గ్రీన్ సిటీగా మార్చేలా ప్రణాళిక

**విజయవాడ:** రాష్ట్రంలో పర్యావరణహిత భవనాల నిర్మా ణాన్ని ప్రోత్సహించేందుకు అభివృద్ధి, అనుమతి ఫీజుల్లో భారీ రాయితీలను ప్రభుత్వం ప్రకటిం చింది. ఇప్పటివరకు కేవలం బహుళ అంతస్తుల భవనాలకే పరిమితమైన ఈ రాయితీలను, ఇకపై చిన్న భవనాలు, సాధారణ వాణిజ్య, నివా స సముదాయాలకు కూడా వర్తింపజేస్తూ ప్రభు త్వం ఉత్తర్వులు జారీ చేసింది.దేశంలో మరెక్కడా లేని విధంగా : పర్యావరణ పరిరక్షణ కోసం ఇండియన్ గ్రీన్ బిల్డింగ్ కౌన్సిల్, కాన్ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ సంయుక్తంగా విజయవాడలో నిర్వహించిన గ్రీన్ బిల్డింగ్ సదస్సులో వర్చువల్‌గా పాల్గొన్న రాష్ట్ర మున్సిపల్‌శాఖ మంత్రి పి. నారాయణ, ఆ శాఖ ముఖ్యకార్యదర్శి ఎస్. సురేష్‌కుమార్ ఈ విషయాలను వెల్లడించారు. హరిత భవనాల నిర్మాణానికి సంబంధించి ఐజీబీసీ ఇచ్చే రేటింగ్ ఆధారంగా ప్రభుత్వం డెవలప్‌మెంట్ ఫీజుల్లో రాయితీలు కల్పిస్తోందన్నారు. ప్లాటినం రేటింగ్ సాధించిన భవనాలకు 20% రాయితీ గోల్డ్ రేటింగ్ సాధించిన భవనాలకు 15% రాయితీ



సిల్వర్ రేటింగ్ సాధించిన భవనాలకు 10% రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు. దేశంలో మరెక్కడా లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ రాయితీలను అందిస్తోందని, దీంతో పర్యావరణహిత నిర్మాణాల్లో దేశంలోనే ఏపీ నంబర్ వన్ స్థానంలో ఉండాలనేది తమ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్దేశించారని అన్నారు.గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు : రాజధాని అమరావతిని అత్యుత్తమ గ్రీన్ సిటీగా తీర్చిదిద్దేందుకు సీఆర్‌డీఏ ప్రత్యేక ప్రణాళికలు రూపొందించిందని కమిషనర్ విజయరామరాజు తెలిపారు. కాలుష్య రహిత నగరంగా మార్చేందుకు రాజధానిలో ఏకంగా మూడు వేల కిలోమీటర్ల మేర వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లను ఏర్పాటు చేస్తామన్నారు. 30 నుంచి 35 శాతం విస్తీర్ణాన్ని కేవలం జలాశయాలు, పచ్చదనం జోన్లకే కేటాయించారని చెప్పారు. ఐజీబీసీ అమరావతి చాప్టర్ ఏర్పాటు కోసం సీఆర్‌డీఏ ఇప్పటికే రాజధానిలో స్థలం కేటాయించిందని, అక్కడ ప్రపంచంలోనే అత్యుత్తమ గ్రీన్ బిల్డింగ్ నిర్మించి ఆదర్శంగా నిలవాలని సీఆర్‌డీఏ అధికారులు సూచించారు.సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీసు సైతం : ఇటీవల సీఎం చంద్రబాబు ప్రారంభించిన సీఆర్‌డీఏ ప్రాజెక్ట్ ఆఫీసు సైతం నెట్-జీరో ఎనర్జీ భవనంగా గుర్తింపు పొందిందని గుర్తుచేశారు. భవన నిర్మాణ రంగంలో వాడే సిమెంట్, స్టీల్ తదితరాల వల్లే సుమారు 40% కర్బన ఉద్గారాలు వెలువడుతున్నాయని సీఐఐ, ఐజీబీసీ ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. 2001లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దార్శనికతతో హైదరాబాద్‌లో ఐజీబీసీకి అంకురార్పణ జరిగిందని గుర్తుచేశారు. నేడు అది దేశవ్యాప్తంగా 16 బిలియన్ చదరపు అడుగుల విస్తీర్ణంలో గ్రీన్ భవనాలకు సర్టిఫికేషన్ ఇచ్చే స్థాయికి ఎదిగిందన్నారు. వెలుతురు గాలి వచ్చేలా డిజైన్ : పాతకాలపు మండువా లోగిళ్ల తరహాలో సహజసిద్ధమైన వెలుతురు, గాలి వచ్చేలా భవనాలను డిజైన్ చేసుకోవాలని నిపుణులు సూచించారు. దీనివల్ల కరెంటు వాడకం, ఏసీల అవసరం తగ్గుతుందన్నారు. వాడిన నీటినే 70% వరకు ట్రీట్ చేసి తిరిగి వినియోగించుకునే డ్యూయల్ ప్లంబింగ్ సిస్టమ్స్, రెయిన్ వాటర్ హార్వెస్టింగ్, సోలార్ ప్యానెల్స్ వాడకం ద్వారా భవిష్యత్ తరాలకు మేలు జరుగుతుందన్నారు. ఐజీబీసీ సర్టిఫైడ్ భవనాల్లో ఆక్సిజన్ లెవెల్స్ సమృద్ధిగా ఉండి, నివసించే వారి ఆరోగ్యం మెరుగ్గా ఉంటుందని, ఆఫీసుల్లో ఉద్యోగుల పనితీరు పెరుగుతుందని వివరించారు. ప్రజలు, బిల్డర్లు ఇళ్లు కట్టుకున్నా, కొనుక్కున్నా ఐజీబీసీ రేటింగ్ ఉందో లేదో చూసుకోవాలని కోరారు.

# మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితి విషమం

**రాజమహేంద్రవరం:** రాజమహేంద్రవరంలో యువకులు కారుతో ఢీకొట్టిన ఘటనలో బ్రెయిన్ డెడ్ అయిన మెడికో ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉంది. సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో వైద్య విద్యార్థి ప్రియాంకకు చికిత్స కొనసాగుతోంది. ప్రియాంకకు అప్నియా టెస్ట్ (తీవ్రమైన గాయాలు లేదా కోమాలో ఉన్న రోగికి మెదడు పూర్తిగా పనిచేయడం ఆగిపోయిందో లేదో నిర్ధారించడానికి చేసే పరీక్ష) చేయడానికి వైద్యులు యత్నించినా శరీరం సహకరించకపో వడంతో టెస్ట్‌ను విరమించారు. కిమ్స్ వైద్యులు ప్రియాంక ఆరోగ్యంపై కుటుంబసభ్యులతో చర్చించారు. ఈనెల 3న రాజమహేంద్రవరంలో ప్రియాంకతో పాటు మరో విద్యార్థి ఉన్న బైకును యువకులు కారుతో ఢీకొట్టారు. అనంతరం కారుతో ఎక్కించడంతో వైద్య విద్యార్థి ప్రియాంక తలకు తీవ్రగాయాలు అయ్యాయి.కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. "మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. అప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు.



అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలే దు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా అని కంటతడి పెట్టుకున్నారు.అసలేం జరిగిం సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది" అని కంటతడి పెట్టుకున్నారు.అసలేం జరిగిందంటే: రాజమహేంద్రవరంలో మద్యం మత్తులో ర్యాష్‌గా కారు నడుపుతూ ఇద్దరు పీజీ వైద్య విద్యార్థులను ఇద్దరు యువకులు ఢీకొట్టిన ఘట న తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. ఈనెల 3న నిందితులు ఇద్దరు మద్యం సేవించి ఏవీ రోడ్డులో ఉన్న ప్రసాదిత్యా మాల్?లో సినిమా చూసేందుకు వెళ్లారు. మద్యం సేవించినందున మాల్ సిబ్బంది వీరిని లోనికి అనుమతించలేదు. ఆ తర్వాత వేగంగా కారులో బయటకు వెళ్తూ గేటు వద్ద స్కూటీని ఢీకొట్టారు. ఆపై రోడ్డుపైకి వెళ్లే క్రమంలో మరోసారి బలంగా ఢీకొట్టి వారి మీద నుంచి కారును పోనిచ్చారు.ఈ ఘటనలో స్కూటీపై వెళ్తున్న ఇద్దరు వైద్య విద్యార్థులు గాయపడ్డారు. ప్రమాద సమయంలో స్కూటర్ వెనుక భాగంలో కూర్చున్న ప్రియాంక అనే విద్యార్థిని తలకు తీవ్ర గాయలయ్యాయి. దీంతో ఆమెను బ్రెయిన్? డెడ్?గా వైద్యులు ప్రకటించారు. నిందితులు సురావరపు దస్వంత్ ఏ1గా, ఆండ్రూ జోసఫ్ అడ్వర్డ్స్ ఏ2గా చేర్చి కేసు నమోదు చేశారు. మాల్ సిబ్బంది పట్ల దురుసుగా ప్రవర్తించినం దుకు మరో కేసు నమోదు చేసి, పోలీసులు అదుపులోకి రిమాండ్‌కు తరలించారు.

# నోళ్లు అదుపుతప్పితే ఇళ్లకు వచ్చి కొడుతాం

**అమరావతి, ఆగస్టు 8:** విమర్శలు హుందాగా చేయాలని, హద్దు మీరి నోరు పారేసుకుంటే ఇళ్లకు వచ్చి కొడతామని వైసీపీ నేత పేర్ని నానికి, ఆ పార్టీ నాయకులకు టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమ వార్నింగ్ ఇచ్చారు. ఆయన మీడియాతో మా ట్లాడుతూ. డీఎస్సీ ఉపాధ్యాయ నియామకాలపై వైసీపీ నేతలు అనవసర రాద్ధాంతం చేస్తున్నా రని మండిపడ్డారు. నిరసనల పేరుతో రోడ్లపైకి వచ్చి ఇష్టం వచ్చినట్లు బూతులు తిడితే చూస్తూ ఊరుకునేది లేదని, డీఎస్సీపై చర్చకు సిద్ధమని సవాల్ చేస్తే ఎందుకు ముందుకు రాలేదని ప్రశ్నించారు.ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్‌లను లక్ష్యంగా చేసుకుని అసభ్యకరంగా మాట్లాడితే సహించేది లేదని బొండా ఉమ స్పష్టంచేశారు. 'మీరు రప్పా.. రప్పా.. అంటే చూస్తూ ఊరుకోవాలా..?' అని ప్రశ్నించారు. తాము కనుక రౌడీయిజం చేస్తే



మీరు రోడ్లపై తిరగలేరని అన్నారు. 'నా టికెట్ గురించి మాట్లాడటానికి మీరెవరు?' అని నిలదీశారు. తమ అధినేత చంద్రబాబు అనుకుంటే టికెట్ ఇస్తారని చెప్పారు. అభివృద్ధి, సమస్యల పరిష్కారంలో తన నియోజకవర్గం టాప్-8 లో ఉందని తెలి ఆయన, ఇకపై హద్దు మీరి ప్రవర్తిస్తే ఎక్కడికైనా వచ్చి సంగతి తేలుస్తామని హెచ్చరించారు.